క్లుప్తంగా

శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలి

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కష్టాల్లో మనోనిబ్బరం కోల్పోకుండా..ఎన్ని ఇబ్బందులు ఎదురైన అనుకున్న లక్ష్యాన్ని సాధించిన శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి జిల్లా ప్రజలందరికీ బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ శ్రీరామనవమిని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సిద్దిపేట ప్రాంతం సస్యశ్యామలంగా విరాజిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.5.74లక్షలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తీగుల్ నర్సాపూర్‌లో గల కొండపోచమ్మ ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. భక్తులు వివిధ కానుకల రూపంలో 35 రోజులకు గాను అమ్మవారి హుండీలో వేసిన డబ్బులు, ముడుపులు లెక్కించగా రూ.5,74,678 లక్షల ఆదాయం వచ్చినట్టు దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ శివకుమార్, ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రజితరమేశ్, ఎంపీటీసీ కావ్య దుర్గయ్య, ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి, కనకయ్య, హరి, చందు, శ్రీను, అర్చకులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోపన్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై వేటు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం



నిరసన తెలుపుతున్న నాయకులు

సిద్దిపేటకమాన్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో వేటు వేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ సూర్యవర్మ, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి అన్నారు. రాహుల్‌గాంధీకి మద్దతుగా ఓబీసీ సెల్, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం నిరసన దీక్ష నిర్వహించారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గంప మహేందర్, పట్టణ అధ్యక్షుడు అత్తు, నాయకులు మార్క సతీశ్, అంజయ్య, చిరంజీవి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో బీజేపీకి భారీ షాక్

మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

దుబ్బాకటౌన్: నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. బుధవారం మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిల సమక్షంలో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దర్మాజీపేటకు చెందిన పలువురు నాయకులతో పాటు మొత్తం 70 మంది బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే భూంపల్లి అక్బర్‌పేట మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. దర్మాజీపేటకు చెందిన బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జి పోసగళ్ల రాజు, బూత్ కమిటీల అధ్యక్షులు పుల్లూరి ప్రవీణ్, జంగపల్లి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు జ్యోతిరాజుతో పాటు 70 మంది బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా రాత్రి పొద్దుపోయేంత ఎంపీ ప్రభాకర్‌రెడ్డి స్వగృహంలో తాళ్లపల్లి గ్రామ బీజేపీ ఉపాధ్యక్షుడు వెల్పుల అనిల్‌తో పాటు 23 మంది బీఆర్‌ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఒక్కసారిగా దర్మాజీపేట, తాళ్లపల్లికు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు ఆ పార్టీకి రాజీనామాలు చేసి బీఆర్‌ఎస్‌లో చేరడం నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరిక

తాళ్లపల్లిలో హైడ్రామా

దుబ్బాకటౌన్: అక్బర్‌పేట-భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన 100 మంది యువకులు బుధవారం రాత్రి సర్పంచ్ ప్రియాంకయాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. దర్మాజీపేట, తాళ్లపల్లికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బుధవారం సాయంత్రం బీఆర్‌ఎస్‌లో చేరడంతో అలర్ట్ అయిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు వెంటనే తీగా తీసుకొని తాళ్లపల్లి గ్రామంలో 100 మందిని బీజేపీలో చేర్చుకోవడం చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన గోపరి నర్సింహులు, మంగళ్లు బాలయ్య, రాజయ్య, నాగరాజు, అంజయ్య, రమేష్, రాజ్యం, దేవయ్య, సుధాకర్‌తో పాటు 100 మందికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీజేపీ గెలుస్తుందన్నారు.

రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

- మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి
- భక్తులకు సకల సౌకర్యాలు



జగదేవ్‌పూర్(గజ్వేల్): లింగారెడ్డిపల్లిలో రామాలయం



హుస్నాబాద్‌రూరల్: కల్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఆలయం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి రామాలయం గురువారం నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమైంది. కాకతీయుల కాలం నాటి శిల్ప సంపదకు నిలయమైన రామాలయం 200 ఏళ్ల కిందట పూర్తిగా రాతి కట్టడంతో నిర్మించడంతో నేటికి చెక్కుచెదరలేదు. ప్రతీ ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చే భక్తులు, గ్రామస్తుల కోసం తాగునీరు, చలువ పందిళ్లు వేశారు. ప్రతి ఏటా చైత్రమాసం శుద్ధనవమి రోజు పుష్యమి నక్షత్రయుక్త మిధులగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున ముత్యాల తలంబ్రాలతో కళ్యాణాన్ని జరుపుతారు. కల్యాణం అనంతరం అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కల్యాణం చూద్దాం రారండి

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని రామాలయాలు గురువారం నిర్వహించే కళ్యాణ మహోత్సవాలకు ముస్తాబయ్యాయి. ఆలయాలకు రంగులు వేసి, పందిళ్లు వేసి కళ్యాణ వేడుకలకు ముస్తాబు చేశారు. మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లోని రామాలయం, లింగారెడ్డిపల్లిలో రాముడిబండ సీతారాముల ఆలయం, చాట్లపల్లి, గొల్లపల్లి, తిగుల్, బస్వాపూర్‌లో రామాలయాలు, జగదేవ్‌పూర్‌లోని రంగనాయకస్వామి ఆలయాలను వేడుకలకు సిద్ధం చేశారు. జంగంరెడ్డిపల్లిలో కోదండరామస్వామి ఆలయం సిద్ధమైంది. సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి ఆశిస్సులు పొందాలని ఆయా గ్రామాల ఆలయాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. లింగారెడ్డిపల్లిలో మూడురోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని సర్పంచ్ కనకలక్ష్మి తెలిపారు. జగదేవ్‌పూర్‌లో రంగనాయకస్వామి ఆలయంలో రెండురోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేసి జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, టీఎస్‌ఎస్ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎంఈఓ జోగు ప్రభుదాస్, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లాల సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కొత్త రాజిరెడ్డి, సెక్టోరియల్ అధికారి అంజిరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం అంజయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దాలి

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ మషాల్ మార్చ్



దుబ్బాకలో ప్రతిజ్ఞ చేయిస్తున్న చైర్‌పర్సన్ వనిత



హుస్నాబాద్: మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



సిద్దిపేటజోన్: ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కమిషనర్ సంపత్, తదితరులు

సిద్దిపేటజోన్: అంతర్జాతీయ జీరో వేస్ట్ దినోత్సవం సందర్భంగా బుధవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 43 వార్డుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు స్వచ్ఛ మషాల్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల మాట్లాడుతూ.. చెత్త రహిత పట్టణంగా సిద్దిపేటను తయారు చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఒక అవగాహనకు ర్యాలీ చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హుస్నాబాద్: ఇంటర్నేషనల్ జీరో వేస్ట్ డే పురస్కరించుకొని స్వచ్ఛ మహోత్సవంలో భాగంగా బుధవారం పట్టణంలో అన్ని వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ మషాల్ మార్చ్ ర్యాలీలు నిర్వహించారు. 2, 14, 15, 20వ వార్డుల మహిళలు బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్లు రమ, సుద్దాల చంద్రయ్య, భాగ్యరెడ్డి, లావణ్య, పద్మ, వేముయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రవి, రాజు, శ్రీనివాస్, కల్యాణ, సరోజన, రత్నమాల, సుప్రజ ఉన్నారు.

ప్రజల సహకారం ఎంతో అవసరం

దుబ్బాకటౌన్: స్వచ్ఛ దుబ్బాకకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. బుధవారం కమిషనర్ గణేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా తెలంగాణ తల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగడి బజార్‌లో స్వచ్ఛ దుబ్బాక సాధనకు కృషి చేయాలని కౌన్సిలర్లు మహిళలు, మెప్మా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్ స్వామి, ఇన్‌ఛార్జ్ సానిటరి అధికారి దిలీప్, ఆర్పీలు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పాదపూజ చేస్తున్న విద్యార్థులు



జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందిస్తున్న సర్పంచ్ నరేశ్

జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థులు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్ గుప్తా అన్నారు. బుధవారం మండలంలోని మునిగడప జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్‌గుప్తా పాఠశాలకు 40 వేల విలువగల క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రహీం, సర్పంచ్ బాల్‌లక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): కష్టపడి చదివి మంచి మార్కులు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు పునాది పడుతుందని డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవిరెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, మాజీ శివకుమార్, రామకృష్ణ, చంద్రం, రంగారెడ్డి, ఎస్‌ఎంసీ రాజుగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఇందిరానగర్‌లో బుధవారం పదో విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా 253 మంది పదోతరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి, పదో తరగతి పరీక్ష హాల్ టికెట్లను తీసుకున్నారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

దుబ్బాక: పది పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (కేసీఆర్) పాఠశాలలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్, హెచ్‌ఎం గాజుల రాంచంద్రం, తదితరులున్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్యయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగాపూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావును కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో చైర్మన్ రాములు, నాయకులు, పాలకవర్గ సభ్యులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్‌రావు, ఒడేలు, మల్లేశం, మహేందర్‌రెడ్డి, నరేశ్, నర్సింహారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో మున్సిపల్ కార్యాలయానికి కేటాయించిన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కాంట్రాక్టర్, అధికారులను సూచించారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డితో కలిసి పనులను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బహిరంగ కొనుగోళ్లకు పాల్పడితే చర్యలు

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజితతిరుపతిరెడ్డి అధ్యక్షతన బుధవారం మొక్కజొన్న కొనుగోళ్లపై వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. మక్కల కొనుగోళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 3 నుంచి మార్కెట్ యార్డులో కొనుగోళ్లు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ట్రేడర్లు తమ దుకాణాల వద్ద కాకుండా మార్కెట్ యార్డులోనే క్రయ విక్రయాలు జరుపాలన్నారు. దుకాణాల వద్ద మొక్కజొన్న కొనుగోలు చేస్తే ట్రేడర్ లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులు గిట్టుబాటు ధర పొందాలని చైర్‌పర్సన్ కోరారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ రజిత, మార్కెట్ కార్యదర్శి సుజన్‌కుమార్, డైరెక్టర్లు పెనరు శ్రీనివాస్, కొత్త కైలాసం, వీరయ్య, దేవేందర్, ప్రభాకర్‌రెడ్డి, కొమురయ్య, సీతారాం, శ్రీకాంత్, సంపత్, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, వ్యాపారస్తులు శంకరయ్య, రవీందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రూ.21.97కోట్లతో చేర్యాల మున్సిపల్ బడ్జెట్

ఆమోదం తెలిపిన సభ్యులు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్సిపాలిటీ 2023–24 సంవత్సరానికి గాను అధికారులు రూ.21.97కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి అధ్యక్షతన బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ హాజరయ్యారు. రూ.21.97కోట్ల ఆదాయం, రూ.21.96 కోట్ల వ్యయం, లక్ష రూపాయల మిగులుగా ప్రతిపాదించి ఆమోదించారు.

బడ్జెట్ ఇలా..

సాధారణ నిధి ఆదాయం రూ.5.26కోట్లు, బీఆర్‌జీఎఫ్‌ఐడీ ద్వారా రుణం రూ.14.09 కోట్లు, వివిధ గ్రాంట్ల ద్వారా ఆదాయం రూ.2.62కోట్లుగా ప్రతిపాదించారు. సాధారణ వ్యయం రూ.4.38కోట్లు, గ్రీన్‌బడ్జెట్ 10శాతం రూ.52.60లక్షలు, మిగులు బడ్జెట్ 1/3వంతు రూ.29.38 లక్షలు, ప్రజారోగ్యం, వసతుల కల్పనకు రూ.5.77లక్షలు, వార్డుల వారీగా వివిధ అభివృద్ధి పనుల కోసం పెట్టుబడి వ్యయం కింద రూ.5లక్షలుగా ప్రతిపాదించి ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు చంటి, నరేందర్, కనకవ్వ, జుబేదా ఖాతూన్, ఉన్నమ్మ, సతీశ్, లీల, తార, కో-ఆప్షన్ సభ్యుడు నాగేశ్వరరావు, ఆలోగ్‌రెడ్డి, అంజనాదేవి, జేఏ చేగం, ఇన్‌చార్జ్ కమిషనర్ ప్రభాకర్, జేఏసీ రాములు, ఏఈ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి

దుబ్బాక: పోషక విలువలున్న చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు అని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, కౌన్సిలర్ యాదమ్మ అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని 12వ వార్డులో గల అంగన్‌వాడీలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలు, పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తహీనతను నివారించేందుకు ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.

పోషకాహారం తప్పనిసరి

సిద్దిపేటజోన్: పోషకాహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటారని 42వ వార్డు కౌన్సిలర్ ఇంద్రాణి పేర్కొన్నారు. బుధవారం వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, కళ్యాణి, ఏఎన్‌ఎం లక్ష్మి పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి



పందిల్లలో పంటలను పరిశీలిస్తున్న ఎంపీపీ మానస, అధికారులు

హుస్నాబాద్‌రూరల్: మండలంలో ఐదేసిలు కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం పందిల్ల గ్రామంలో మామిడి తోటలు, సపోట తోటలను రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. నష్టపోయిన పంటల సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న పంటలు సైతం నేలవాలడంతో పీసుకు వచ్చిన దశలో కల్లలు పడిపోవడంతో నష్టం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఏఈఓ సుష్మ, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

హుస్నాబాద్: అకాల వర్షం, వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. వెంటనే సంబంధిత అధికారులు పంట నష్టాలను అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలన్నారు.

శ్మశానవాటికల నిర్మాణానికి భూమిపూజ




శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

ములుగు(గజ్వేల్): గ్రామీణ ప్రాంతాల్లో శ్మశానవాటికల నిర్మాణాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ మహ్మద్ జహంగీర్, పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డిలు అన్నారు. మండలంలోని తున్కి బొల్లారం గ్రామంలో రూ.75లక్షల నిధులతో చేపట్టనున్న శ్మశానవాటిక నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సలీం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాబుగౌడ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి జుబేర్‌పాషా, ఎంపీటీసీ లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు అర్జున్‌గౌడ్, బాలిరెడ్డి, స్వరూపరెడ్డి, వీరారెడ్డి, మహేశ్‌యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీఆర్‌ఎస్ జిల్లా పరిశీలకుడు వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మర్కూక్(గజ్వేల్): సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా పరిశీలకుడు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రవల్లి ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుంభాలకు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు గజ్వేల్ నుంచి లక్ష మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మర్కూక్ మండలం మొదటిస్థానంలో ఉందన్నారు. కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్లారెడ్డి, భూంరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ ధనలక్ష్మి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణ, గజ్వేల్, ములుగు ఏఎంసీ చైర్మన్లు శ్రీనివాస్, జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **పరీక్ష సామగ్రి పంపిణీ**



సామగ్రి అందజేస్తున్న వంశీధర్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పొరుపల్లి ఉన్నత పాఠశాల, ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్, ఇబ్రహీంనగర్ హైస్కూల్, ఎన్సాన్‌పల్లి రెసిడెన్షియల్ స్కూల్‌లో పది విద్యార్థులకు బుధవారం ఎగ్జామ్ ప్యాడ్‌లు, సామగ్రి పంపిణీ చేశారు.

◆ **బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోండి**

హుస్నాబాద్: అక్కన్నపేట మండలం కుందనవానిపల్లెకు చెందిన మాలోతు దేవేందర్ ఐదేళ్ల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గాయత్రి బ్యాంక్‌లో అతను ఖాతాదారుడు కావడంతో ప్రమాద బీమా సౌకర్యం ద్వారా మంజూరైన రూ.1లక్ష చెక్కును బుధవారం సర్పంచ్ అన్నాడి దినేశ్, మేనేజర్ ఎస్.రామకృష్ణలు ఆయన భార్య కవితకు అందజేశారు.

◆ **విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కట్కూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కొడముంజ బాల్‌రాజు సుమారుగా 70మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు.

◆ **సీఎం, మంత్రి, ఎంపీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం**

తొగుట(దుబ్బాక): మండలంలోని గుడికందుల గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బుధ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఫ్లెక్సీకి బుధవారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎంపీ రూ.10లక్షలు మంజూరు చేశారని చెప్పారు. మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీ మేరకు గుడికందుల–బస్వాపూర్ గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నాయని తెలిపారు.

◆ **బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి**

కోహెడ(హుస్నాబాద్): బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జ సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల శక్తి కేంద్రాల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాంచక్రవర్తి, సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశం, గుర్రాల శ్రీనివాస్, సురేందర్, నర్సయ్య, సతీశ్, పాల్గొన్నారు.

◆ **బస్‌పాస్‌ల జారీ సమయాల్లో మార్పు**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్(జీపీపీ) ఆర్టీసీ డిపో పరిధిలోని బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులు, ప్రజలు బస్‌పాస్‌లు తీసుకునే సమయాలు మారాయని జీపీపీ డిపో మేనేజర్ సురేశ్ బుధవారం పేర్కొన్నారు. గజ్వేల్‌లోని బస్టాండ్‌లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు బస్‌పాస్‌లను తీసుకునేందుకు కౌంటర్‌ను తెరిచి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ **బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను కరీంనగర్ జిల్లాలోని ఎల్‌ఎండీలో గల మానకొండూర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాపయ్య, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ రాజు, వైస్ చైర్మన్ రాంరెడ్డి, లక్ష్మణ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రమేశ్, మల్లేశం, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

◆ **విద్య మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది**

చేర్యాల(సిద్దిపేట): విద్య మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తాడూరు జెడ్పీ హైస్కూల్ పాఠశాలలో హెచ్‌ఎం తాటికొండ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన పది విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరైన ఆయన విద్యార్థులకు నర్ర భాస్కర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి అందించిన పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు.

క్లుప్తంగా

శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలి

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కష్టాల్లో మనోనిబ్బరం కోల్పోకుండా,ఎన్ని ఇబ్బందులు ఎదురైన అనుకున్న లక్ష్యాన్ని సాధించిన శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి జిల్లా ప్రజలందరికీ బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ శ్రీరామనవమిని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సిద్దిపేట ప్రాంతం సస్యశ్యామలంగా విరాజిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.5.74లక్షలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ నర్సాపూర్‌లో గల కొండపోచమ్మ ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. భక్తులు వివిధ కానుకల రూపంలో 35 రోజులకు గాను అమ్మవారి హుండీలో వేసిన డబ్బులు, ముడుపులను లెక్కించగా రూ.5,74,678 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ శివకుమార్, ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రజితరమేశ్, ఎంపీటీసీ కావ్య దుర్గయ్య, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, హరి, చందు, శ్రీను, అర్చకులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై వేటు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం



నిరసన తెలుపుతున్న నాయకులు

సిద్దిపేటకమాన్: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో వేటు వేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ సూర్యవర్మ, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి అన్నారు. రాహుల్‌గాంధీకి మద్దతుగా ఓబీసీ సెల్, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సిద్దిపేట అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం నిరసన దీక్ష నిర్వహించారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గంప మహేందర్, పట్టణ అధ్యక్షుడు అత్తు, నాయకులు మార్క సతీశ్, అంజయ్య, చిరంజీవి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో బీజేపీకి భారీ షాక్

మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

దుబ్బాకటౌన్: నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. బుధవారం మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిల సమక్షంలో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటకు చెందిన పలువురు నాయకులతో పాటు మొత్తం 70 మంది బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే భూంపల్లి అక్బర్‌పేట మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ధర్మాజీపేటకు చెందిన బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి పోసరిగల్ల రాజు, బూత్ కమిటీల అధ్యక్షులు పుల్లూరి ప్రవీణ్, జంగపల్లి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు జ్యోతిరాజుతో పాటు 70 మంది బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా రాత్రి పోతారంలోని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి స్వగృహంలో తాళ్లపల్లి గ్రామ బీజేపీ ఉపాధ్యక్షుడు వేల్పుల అనిల్‌తో పాటు 23 మంది బీఆర్‌ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఒక్కసారిగా ధర్మాజీపేట, తాళ్లపల్లిలకు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు ఆ పార్టీకి రాజీనామాలు చేసి బీఆర్‌ఎస్‌లో చేరడం నియోజకవర్గంలో తీవ్ర చర్చానీయాంశంగా మారింది.

ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరిక

తాళ్లపల్లిలో హైడ్రామా

దుబ్బాకటౌన్: అక్బర్‌పేట-భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన 100 మంది యువకులు బుధవారం రాత్రి సర్పంచ్ ప్రియాంకయాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ధర్మాజీపేట, తాళ్లపల్లికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బుధవారం సాయంత్రం బీఆర్‌ఎస్‌లో చేరడంతో అలర్ట్ అయిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఛాలెంజ్‌గా తీసుకొని తాళ్లపల్లి గ్రామంలో 100 మందిని బీజేపీలో చేర్చుకోవడం చర్చానీయంశంగా మారింది. గ్రామానికి చెందిన గోపరి నర్సింహులు, మంగమల్ల బాలయ్య, రాజయ్య, నాగరాజు, అంజయ్య, రాజ్యం, దేవయ్య, సుధాకర్‌తో పాటు 100 మందికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీజేపీ గెలుస్తుందన్నారు.

రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

- మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి
- భక్తులకు సకల సౌకర్యాలు



జగదేవ్‌పూర్(గజ్వేల్): లింగారెడ్డిపల్లిలో రామాలయం



హుస్నాబాద్‌రూరల్: కల్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఆలయం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి రామాలయం గురువారం నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమైంది. కాకతీయుల కాలం నాటి కళా శిల్ప సంపదకు నిలయమైన రామాలయం 200 ఏళ్ల కిందట పూర్తిగా రాతి కట్టడంతో నిర్మించడంతో నేటికీ చెక్కుచెదరలేదు. ప్రతీ ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. చుట్టు పక్క గ్రామాల నుంచి వచ్చే భక్తులు, గ్రామస్తుల కోసం తాగునీరు, చలువ పందిళ్లు వేశారు. ప్రతి ఏటా చైత్రమాసం శుద్ధనవమి రోజు పుష్యమి నక్షత్ర యుక్త మిధునలగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున ముత్యాల తలంబ్రాలతో కల్యాణాన్ని జరిపిస్తారు. కల్యాణం అనంతరం అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కల్యాణం చూద్దాం రారండి

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని రామాలయాలు గురువారం నిర్వహించే కల్యాణ మహోత్సవాలకు ముస్తాబయ్యాయి. ఆలయాలకు రంగులు వేసి, పందిళ్లు వేసి కల్యాణ వేడుకలను ముస్తాబు చేశారు. మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లోని రామాలయం, లింగారెడ్డిపల్లిలో రామునిబండ సీతారాముల ఆలయం, చాట్లపల్లి, గొల్లపల్లి, తిగుల్, బస్వాపూర్‌లో రామాలయాలు, జగదేవ్‌పూర్‌లోని రంగనాయకస్వామి ఆలయాలను వేడుకలకు సిద్ధం చేశారు. జంగంరెడ్డిపల్లిలో కొదండరామస్వామి ఆలయం సిద్ధమైంది. సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని ఆయా గ్రామాల ఆలయాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. లింగారెడ్డిపల్లిలో మూడురోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని సర్పంచ్ కనకలక్ష్మి తెలిపారు. జగదేవ్‌పూర్‌లో రంగనాయకస్వామి ఆలయంలో రెండురోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పాదపూజ చేస్తున్న విద్యార్థులు



జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందిస్తున్న సర్పంచ్ నరేశ్

జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్ గుప్తా అన్నారు. బుధవారం మండలంలోని మునిగడప జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్‌గుప్తా పాఠశాలకు 40 వేల విలువ గల క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రహీం, సర్పంచ్ బాల్‌లక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): కష్టపడి చదివి మంచి మార్కులు సాధిస్తే ఉజ్వల భవిష్యత్‌కు పునాది పడుతుందని డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ దేశిరెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, మనీశ్‌కుమార్, రామకృష్ణ, చంద్రం, రంగారెడ్డి, ఎస్‌ఐ రాజుగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఇందిరానగర్‌లో బుధవారం పదో విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా 253 మంది పదోతరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి, పదో తరగతి పరీక్ష హాల్ టికెట్‌లను తీసుకున్నారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

దుబ్బాక: పది పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి ఆకాక్షించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (కేసీఆర్) పాఠశాలలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్, హెచ్‌ఎం గాజుల రాంచంద్రం, తదితరులున్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్తయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగాపూర్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావును కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో చైర్మన్ రాములు, నాయకులు, పాలకవర్గ సభ్యులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ రావు, ఓదేలు, మల్లేశం, మహేందర్‌రెడ్డి, నరేశ్, నర్సింహారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో మున్సిపల్ కార్యాలయానికి కేటాయించిన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డితో కలిసి పనులను పరిశీలించిన ఆయన పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి



పందిల్లలో పంటలను పరిశీలిస్తున్న ఎంపీపీ మానస, అధికారులు

హుస్నాబాద్‌రూరల్: మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం పందిల్ల గ్రామంలో మామిడి తోటలు, సపోట తోటలను రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. నష్టపోయిన పంటల సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న పంటలు సైతం నేలవాలడంతో పీసుకు వచ్చిన దశలో కర్రలు పడిపోవడంతో నష్టం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఏఈఓ సుష్మ, కార్యదర్శి శ్రీనివాస్‌లు తదితరులు ఉన్నారు.

హుస్నాబాద్: అకాల వర్షం, వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశాడు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వెంటనే సంబంధిత అధికారులు పంట నష్టాలను అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలన్నారు.

బహిరంగ కొనుగోళ్లకు పాల్పడితే చర్యలు

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిని

హుస్నాబాద్: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనితిరుపతిరెడ్డి అధ్యక్షతన బుధవారం మొక్కజొన్న కొనుగోళ్లపై వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. మక్కల కొనుగోళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 3 నుంచి మార్కెట్ యార్డులో కొనుగోళ్లు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ట్రేడర్లు తమ దుకాణాల వద్ద కాకుండా మార్కెట్ యార్డులోనే క్రయ విక్రయాలు జరుపాలన్నారు. దుకాణాల వద్ద మొక్కజొన్న కొనుగోలు చేస్తే ట్రేడర్ లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ యార్డుకు తెచ్చి గిట్టుబాటు ధర పొందాలని చైర్‌పర్సన్ కోరారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ రజిత, మార్కెట్ కార్యదర్శి సుజన్‌బాబు, డైరెక్టర్లు పెసరు శ్రీనివాస్, కొత్త కైలాసం, వీరయ్య, దేవేందర్, ప్రభాకర్‌రెడ్డి, కొమురయ్య, సీతారాం, శ్రీకాంత్, సంపత్, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, వ్యాపారస్తులు శంకరయ్య, రవీందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

శ్మశానవాటికల నిర్మాణానికి భూమిపూజ



శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

ములుగు(గజ్వేల్): గ్రామీణ ప్రాంతాల్లో శ్మశానవాటికల నిర్మాణాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ మహ్మద్ జహంగీర్, పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డిలు అన్నారు. మండలంలోని తున్కిబొల్లారం గ్రామంలో రూ.75లక్షల నిధులతో చేపట్టనున్న శ్మశానవాటిక నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సలీం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాబుగౌడ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి జుబేర్‌పాషా, ఎంపీటీసీ లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు అర్జున్‌గౌడ్, బాల్‌రెడ్డి, స్వరూపరెడ్డి, వీరారెడ్డి, మహేశ్‌యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేసి జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎంఈఓ జోగు ప్రభుదాసు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కొత్త రాజిరెడ్డి, సెక్టోరియల్ అధికారి అంజిరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం ర్యాకం మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దాలి

- మున్సిపాలిటీల్లో స్వచ్ఛ మషాల్ మార్చ్



దుబ్బాకలో ప్రతిజ్ఞ చేయిస్తున్న చైర్‌పర్సన్ వనిత



హుస్నాబాద్: మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



సిద్దిపేటజోన్: ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కమిషనర్ సంపత్, తదితరులు

సిద్దిపేటజోన్: అంతర్జాతీయ జీరో వేస్ట్ దినోత్సవం సందర్భంగా బుధవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 43 వార్డుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు స్వచ్ఛ మషాల్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల మాట్లాడుతూ.. చెత్త రహిత పట్టణంగా సిద్దిపేటను తయారు చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఒక అవగాహనకు ర్యాలీ చేపట్టినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హుస్నాబాద్: ఇంటర్నేషనల్ జీరో వేస్ట్ డే పురస్కరించుకొని స్వచ్ఛ మహోత్సవంలో భాగంగా బుధవారం పట్టణంలో అన్ని వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన స్వచ్ఛ మషాల్ మార్చ్ ర్యాలీలు నిర్వహించారు. 2, 14, 15, 20వ వార్డుల మహిళలు బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్లు రమ, స్వర్ణలత, భాగ్యరెడ్డి, లావణ్య, పద్మ, వేణు యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రవి, రాజు, శ్రీనివాస్, కల్పన, సరోజన, రత్నమాల, సుప్రజ ఉన్నారు.

ప్రజల సహకారం ఎంతో అవసరం

దుబ్బాకటౌన్: స్వచ్ఛ దుబ్బాకకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. బుధవారం కమిషనర్ గణేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా తెలంగాణ తల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగడి బజార్‌లో స్వచ్ఛ దుబ్బాక సాధనకు కృషి చేయాలని కోరుతూ మహిళలు, మెప్మా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్ స్వామి, ఇన్‌చార్జ్ పారిశుధ్య అధికారి దిలీప్, ఆర్పీలు తదితరులు ఉన్నారు.

రూ.21.97కోట్లతో చేర్యాల మున్సిపల్ బడ్జెట్

- ఆమోదం తెలిపిన సభ్యులు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్సిపాలిటీ 2023-24 సంవత్సరానికి గాను అధికారులు రూ.21.97కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి అధ్యక్షతన బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ హాజరయ్యారు. రూ.21.97కోట్ల ఆదాయం, రూ.21.96 కోట్ల వ్యయం, లక్ష రూపాయలు మిగులుగా ప్రతిపాదించి ఆమోదించారు.

బడ్జెట్ ఇలా..

సాధారణ నిధి ఆదాయం రూ.5.26కోట్లు, టీయూఎఫ్‌ఐడీసీ ద్వారా రుణం రూ.14.09 కోట్లు, వివిధ గ్రాంట్ల ద్వారా ఆదాయం రూ.2.62కోట్లుగా ప్రతిపాదించారు. చార్జ్‌డ్ వ్యయం రూ.4.38కోట్లు, గ్రీన్‌బడ్జెట్ 10శాతం రూ.52.60లక్షలు, మిగులు బడ్జెట్ 1/3వంతు రూ.29.38 లక్షలు, ప్రజాసౌకర్యాలు, వసతుల కల్పనకు రూ.5.77లక్షలు, వార్డుల వారీగా వివిధ అభివృద్ధి పనుల కోసం పెట్టుబడి వ్యయం కింద రూ.52లక్షలుగా ప్రతిపాదించి ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు చంటి, నరేందర్, కనకవ్వ, జుబేదా ఖాతూన్, ఇన్నమ్మ, సురేశ్, లీల, తార, కో-ఆప్షన్ సభ్యుడు నాగేశ్వరరావు, ఆరోగ్యరెడ్డి, అంజనాదేవి, జేబా బేగం, ఇన్‌చార్జ్ కమిషనర్ ప్రభాకర్, జేఏఓ రాములు, ఏఈ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి


దుబ్బాక: పోషక విలువలున్న చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు అని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, కౌన్సిలర్ యాదమ్మ అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని 12వ వార్డులో గల అంగన్‌వాడీలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలు, పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తహీనతను నివారించేందుకు ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.

పోషకాహారం తప్పనిసరి

సిద్దిపేటజోన్: పోషకాహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటారని 42వ వార్డు కౌన్సిలర్ శోభారాణి పేర్కొన్నారు. బుధవారం వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, కల్యాణి, ఏఎన్‌ఎం లక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీఆర్‌ఎస్ జిల్లా పరిశీలకుడు వెంకటేశ్వర్లు




మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మర్కూక్(గజ్వేల్): సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా పరిశీలకుడు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రవల్లి ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు గజ్వేల్ నుంచి లక్ష మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో మర్కూక్ మండలం మొదటిస్థానంలో ఉందన్నారు. కార్యకర్తలు అధైర్యపడకుండా క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎలక్షన్‌రెడ్డి, భూంరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ భాగ్య, ఎంపీటీసీ ధనలక్ష్మి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణ, గజ్వేల్, ములుగు ఏఎంసీ చైర్మన్‌లు శ్రీనివాస్, జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ పరీక్ష సామగ్రి పంపిణీ



సామగ్రి అందజేస్తున్న వంశీధర్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థులు కష్టపడి చదవి మంచి ఫలితాలు సాధించాలని కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పారుపల్లి ఉన్నత పాఠశాల, ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్, ఇబ్రహీంనగర్ హైస్కూల్, ఎన్సాన్‌పల్లి రెసిడెన్షియల్ స్కూళ్లలో పది విద్యార్థులకు బుధవారం ఎగ్జామ్ ప్యాడ్‌లు, సామగ్రి పంపిణీ చేశారు.

◆ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోండి

హుస్నాబాద్: అక్కన్నపేట మండలం కుందనవానిపల్లెకు చెందిన మాలోతు దేవేందర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గాయత్రి బ్యాంక్‌లో అతను ఖాతాదారుడు కావడంతో ప్రమాద బీమా సౌకర్యం ద్వారా మంజూరైన రూ.1లక్ష చెక్కును బుధవారం సర్పంచ్ అన్నాడి దినేశ్, మేనేజర్ ఎన్.రామకృష్ణలు ఆయన భార్య కవితకు అందజేశారు.

◆ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కట్కూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కొడముంజ బాల్‌రాజు సుమారుగా 70మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు.

◆ సీఎం, మంత్రి, ఎంపీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

తొగుట(దుబ్బాక): మండలంలోని గుడికందుల గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఫ్లెక్సీకి బుధవారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎంపీ రూ.10లక్షలు మంజూరు చేశారని చెప్పారు. మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీ మేరకు గుడికందుల-బుస్సాపూర్ గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు.

◆ బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

కోహెడ(హుస్నాబాద్): బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జ సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల శక్తి కేంద్రాల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాంచక్రవర్తి, సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశం, గుగ్గిళ్ల శ్రీనివాస్, సురేందర్, నర్సయ్య సతీశ్, పాల్గొన్నారు.

◆ బస్‌పాస్‌ల జారీ సమయాల్లో మార్పు

గజ్వేల్‌రూరల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్(జీపీపీ) ఆర్టీసీ డిపో పరిధిలోని బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులు, ప్రజలు బస్‌పాస్‌లను తీసుకునే సమయాలు మారాయని జీపీపీ డిపో మేనేజర్ సురేఖ బుధవారం పేర్కొన్నారు. గజ్వేల్‌లోని బస్టాండ్‌లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు బస్‌పాస్‌లను తీసుకునేందుకు కౌంటర్‌ను తెరిచి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను కరీంనగర్ జిల్లాలోని ఎల్‌ఎండీలో గల మానకొండూర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ రమేశ్, మల్లేశం, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

◆ విద్య మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది

చేర్యాల(సిద్దిపేట): విద్య మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తాడూరు జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం తాటికొండ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన పది విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరైన ఆయన విద్యార్థులకు నర్ర భాస్కర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి అందించిన పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు.